జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :202 పేజీలు 8 వెల : 5 గురువారం 03 ఏప్రిల్ 2025




# 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్లు తితిదేను తీర్చిదిద్దాలి

**తిరుమలకు భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో.. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా తితిదేను తీర్చిదిద్దాలని.. భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.**



**సేవల్లో 100% మార్పు కనిపించాలి**

**ఇష్టారీతిన డబ్బులు ఖర్చుపెట్టొద్దు**

**సమీక్షలో సీఎం చంద్రబాబు**

అమరావతి: తిరుమలకు భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో.. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా తితిదేను తీర్చిదిద్దాలని.. భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన పనులు మాత్రమే చేయాలని, శ్రీవారి సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టొద్దని స్పష్టం చేశారు. మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులమేనని.. స్వామివారికి భక్తులు కానుకల రూపంలో ఇచ్చే డబ్బును ఇష్టారీతిన ఖర్చు పెట్టే అధికారం ఎవరికీ లేదని తేల్చిచెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానాలపై సీఎం చంద్రబాబు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరితోపాటు ఉన్నతాధికారులతో బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ‘తితిదే రూ.వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమాలకు ఖర్చు చేస్తోంది. అందులో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. అంతర్గత ఆడిట్‌తోపాటు, కాగ్ ద్వారా కూడా ఆడిట్ జరిపించాలి. భక్తులు విరాళంగా ఇచ్చే ప్రతి రూపాయికీ జవాబుదారీతనం ఉండాలి’ అని ఆదేశించారు.‘తితిదేలో సమూల ప్రక్షాళన చేస్తామని ఎన్నికల ముందు చెప్పాను. అధికారంలోకి వచ్చాక మార్పులు చేశాం.ఇంకా 100 శాతం మార్పులు ఉండాలి. ఎక్కడా పాత వాసనలు, పాత వ్యక్తులు ఉండకూడదు. అనుభవజ్ఞుల పేరుతో పాతవారెవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించొద్దు. జేఈవో, చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీవీఎస్‌వో), ఎస్వీబీసీ ఛైర్మన్, బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ల నియామకం త్వరలో చేపడతాం’ అని సీఎం తెలిపారు.

‘తితిదేకి చెందిన 15 రకాల సేవలను వాట్సప్ ద్వారా అందించే కార్యక్రమం వెంటనే ఆరంభించాలి. ప్రతి సేవకు ఆధార్, ఫోన్ నంబరును అనుసంధానిస్తే అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చు. పారిశుద్ధ్య నిర్వహణపైనా ప్రత్యేక దృష్టి సారించాలి. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు అన్ని అవకాశాలను వినియోగించుకోవాలి. తితిదే పరిధి 2,675 హెక్టార్లలో విస్తరించి ఉండగా, అందులో 68.14 శాతమే పచ్చదనం ఉంది. దీనికి 80 శాతానికి పెంచాలి’ అని చంద్రబాబు ఆదేశించారు. శ్రీవారి సేవకుల్లో 90 శాతం కొత్తవారు ఉంటున్నారని అధికారులు తెలపగా, సగం మంది పాతవారు ఉండేలా చూస్తే నాణ్యమైన సేవలు అందించొచ్చని సీఎం సూచించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి నిత్యం 25 వేల మంది వరకు భక్తులు వస్తారని అధికారులు వివరించగా.. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలిపిరిలో 25 వేల మంది భక్తులకు సౌకర్యంగా ఉండేలా బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నామని, 60 అనుబంధ ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని అధికారులు తెలిపారు.దేవస్థాన నమూనాను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో వెంకయ్య చౌదరి, బీఆర్ నాయుడు, శ్యామలరావు, ఆనం రామనారాయణరెడ్డి, అధికారులులడ్డూ, అన్నప్రసాదం, సౌకర్యాల్లోనూ మార్పులుభక్తులకు అందించే సౌకర్యాల్లో గత తొమ్మిది నెలల్లో మార్పులు తీసుకొచ్చామని అధికారులు ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. లడ్డూ, అన్నప్రసాదంలో తీసుకొచ్చిన మార్పులు, గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తుల కోసం మాడవీధుల్లో ఏర్పాట్లు.. తదితరాలను తెలియజేశారు. ‘రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తితిదే అందించిన సేవలపై భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ సర్వే నిర్వహిస్తే అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైంది. రథసప్తమి రోజున రద్దీ క్రమబద్ధీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితరాల ఏర్పాట్లపై 76 శాతం భక్తులు అద్భుతంగా ఉందని, 22 శాతం మంది బాగుందని, ఒక శాతం ఫర్వాలేదని, మరో ఒక శాతం మాత్రం బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నట్లు 74 శాతం భక్తులు చెప్పారు. మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమలకు వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ విధానంలో అభిప్రాయాలు తెలుసుకోగా.. 61 శాతం మంది భక్తులు తితిదే సేవలు బాగున్నాయని, 27 శాతం పర్వాలేదని, 12 శాతం బాగోలేదని అభిప్రాయపడ్డారు’ అని అధికారులు వివరించారు. తిరుమలలో సేవలు బాగుంటే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని సీఎం అన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఇప్పటికే మార్పు కనిపించిందని.. అయితే వంద శాతం మార్పు ఉంటేనే భక్తుల అంచనాలను అందుకోగలమని పేర్కొన్నారు. ఆలయం మరింత అభివృద్ధిరాజధాని అమరావతిలోని వెంకటపాలెం వద్ద ఉన్న శ్రీవారి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. చుట్టూ ప్రాకారంతోపాటు, ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మిస్తామని.. వీటికి త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయానికి విస్తరణ పనులు చేసి, తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్, కొడంగల్, నవీ ముంబై, బాంద్రా, ఉలుందుర్పేట్, కోయంబత్తూరుల్లో నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాలపై కూడా సీఎం సమీక్షించారు.



## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

**ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు**

2లో..




## లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

**చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు**

**లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు**

**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు**

12 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించారు. అనుకూలంగా 282 మంది సభ్యులు ఓటు వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పక్షాలు, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని ప్రధాన పార్టీలు తమ ఎంపీలు అందరికీ విప్ జారీ చేసిన విషయం తెలిసిందే. గురువారం వక్ఫ్ బిల్లు రాజ్యసభకు వెళ్లనుంది. ఈ బిల్లుపై చర్చకు ఎగువసభలో 8 గంటల సమయాన్ని కేటాయించారు.

2లో..



## క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

**సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్ధాలు**

**తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు**

**స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి**

**స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్**

2లో..



2లో..

## విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

**కూతరు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స**

**నిందితుడని గంటల్లోనే పట్టుకున పోలీసులు**

**ఘటనపై సీఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి**



2లో..

## ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

**ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు**

**అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా**

**మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటు వ్యాఖ్యలు**

## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

**అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం**

**కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్**

ఒంగోలు: ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో



ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷-లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ఎ÷-లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

**అమరావతి:** చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే

అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్య్రరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి



హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు..

వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీ-సీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీ-సీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా? చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీ-సీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీ-డీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని

మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటు-ంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.క్ష దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ





న్యూఢిల్లీ: వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ..

ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నా న్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్

సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

**అమరావతి:** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం

చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్ధం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి





విశాఖపట్టణం: మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర

గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుల ఉన్నతిని కోరి తీర్చిదిద్దే వ్యక్తి ఉపాధ్యాయుడే

ఉదయం న్యూస్:-



డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన సోషియల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తూర్పు సంజీవరెడ్డి గారి పదవీవిరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, నెహ్రూ నగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, పూర్వ ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, రామక్రిష్ణారెడ్డి, య మాట్లాడుతూ, సంజీవరెడ్డి గారు 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి,మంచి సౌమ్యునిగా, మృధు స్వభావిగా, ఎక్కడ పనిచేసినా, ఆనందంగా పనిచేశారు. 1997 లో %ూ+ు% గా ఉద్యోగం లో చేరి, దొర పల్లె, మల్లెంపల్లె, ఓబుళాపురం, గుమ్మకొండ గ్రామాల్లో పనిచేశారు .2019లో స్కూల్ అసిస్టెంట్ సోషియల్ పదోన్నతి పొంది, డోన్ పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 6 సంవత్సరాలుగా పనిచేస్తూ 31.3.2025 న పదవీ విరమణ చేశారు.ఆ తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి సంజీవరెడ్డి దంపతులకు సన్మానం చేశారు. బంగారు ఉంగరం ఇచ్చి, శాలువా కప్పి పూలమాల సమర్పించి సన్మానించారు. వారితో పాటు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు,డోన్ మండలం ఎస్టీయు, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, బంధుమిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట రమణ, బాబు,వెంకట లక్ష్మీ, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, సుబ్బారాయుడు, సుభాన్ శివన్న, శ్రీనివాసులు, దేవేంద్రప్ప,రాధ, అల్లిపిర, రఘునాథ్, సురేష్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, విజయకుమార్ , ఆదినారాయణ,శ్రీనివాసులు, రమేష్ , భాను ప్రకాష్ రెడ్డి, భారతి,లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్,శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజా సమస్యలకు పరిష్కారం..!

కర్నూలు, ( ఉదయం న్యూస్)



మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాల్గొని, పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డ్ ల నుండి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి గారు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి గారు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గారు వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

## ధరణి రెడ్డి జన్మదిన సందర్బంగా గుల్బర్గా దర్గా లో ప్రత్యేక ఫాతేహాలు

న్యూస్... కౌతాళం...:



దిల్ దార్, మనసున్న మహారాజు. చిరునవ్వు ల రాజు ఎదుటి వారికి సమస్య లు వచ్చిన తన సమస్య గా తీర్చే నాయకుడు. రైతులకు అండగా కార్యకర్తలకు తోడుగా యూత్ కు అన్న గా నిలిచినా మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుడు ధరణి రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా కౌతాళం మండలం వైసీపీ పార్టీ ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి ఇద్రుష్ బాషా గుల్బర్గా లో శ్రీ శ్రీ శ్రీ ఖాజా బందె నవాజ్ దాదా దర్గా లో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో పార్టీ లకు అతీతం కాకుండా ఎవరినైనా సమస్యలు ఉన్నవి అడిగిన వెంటనే పరిష్కారం చూపే నాయకులు మనలో ఒక్కరికి గా ఉంటూ తోడుగా సహకారం చూపే నాయకుడు మా ధరణి రెడ్డి అని గర్వాంగా చెప్పు చున్నాను.మరెన్నో పుట్టినరోజు లు మా యూత్ మధ్యన సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. మరెన్నో పుట్టినరోజులు ఆయురారోగ్యాలతో ఉండాలని జన్మదిన సందర్భంగా దర్గా ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించమని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వానికి పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం ప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల పనివేళలు మార్చాలి:

### మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో పాత మున్సిపల్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఎల్లప్ప వీరేషు తిమ్మ గురుడు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు ఏప్రిల్ నుంచి జూన్ వరకూ తీవ్రంగా ఉంటాయని వాతావరణ పరిశోధన కేంద్రం ప్రకటించినందున మున్సిపల్ కార్మికుల పనివేళలను మార్చాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పాత మున్సిపల్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేయడం జరిగిందనీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఉపాధ్యక్షుడు ఎల్లప్ప,తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మగురుడు తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పూర్తిగా మండుటెండలో పనిచేయాల్సి వస్తున్నందున, త్వరగా అలసట చెందడం, వడగాడ్పులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల పనివేళలను మార్చి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం 5:30 నుంచి 11:30 గంటల మధ్య మాత్రమే కార్మికులతో పని చేయించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ,ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరారు. వడగాడ్పులకు గురైన కార్మికులకు ప్రభుత్వమే వైద్య సేవలు అందించాలని, వైద్య సేవలు అవసరమైన అన్ని రోజులు జీతంతో కూడిన సెలవు దినాలుగా పరిగణించాలన్నారు. కార్మికులకు వడదెబ్బ తగలకుండా టోపీలు, ఖద్దరు కండవాలు ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి విజయేంద్ర,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ),శివ,సల్మాన్, నల్లారెడ్డి,వెంకట్రాముడు, రమాదేవి,సల్మాన్,ఈరన్న, చిన్నికేశన్న, గౌరమ్మ, సరస్వతి, రోగన్న, పృథ్వీరాజ్, చిన్న వెంకటరాముడు, నల్లన్న, తదితరులు పాల్గొన్నారు

## ఆదోని లో అమరావతి ఎగ్జిబిషన్ ప్రారంభించిన వెల్లాల లలితమ్మ

కర్నూలు జిల్లా( ఉదయం న్యూస్)



బుధవారం:-ఆదోని పట్టణములో మొట్టమొదటి సారిగా రోబోటిక్ టెక్నాలజీ తో ఏర్పాటు చేసిన అమరావతి రోబోటిక్ ఎగ్జిబిషన్ను ఆదోని 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి రోబోటిక్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే అమరావతి ఎగ్జిబిషన్ రాబోయే వేసవి సెలవులలో పిల్లలకు పెద్దలకు మంచి వినోదాన్ని అందించేందుకు వివిధ రకాలైన జాయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్ మొదలైన వినోదాత్మక మిషనరీతో పాటుగా చాలా సరసమైన ధరలకు పిల్లలకు ఆటవస్తువులు, మహిళలకు గృహోపకరణాలు ఆదోని ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు సురేష్, గోపాల్, రమేష్ గార్లకు ధన్యవాదములు తెలుపుతున్నానని లలితమ్మ అన్నారు.కాబట్టి వేసవి సెలవులలో ఆదోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు కౌన్సిలర్ లలితమ్మ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో బిజెపి సౌత్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బిజెపి సీనియర్ నాయకుడు మునిస్వామి,నబిసాబ్,ఉరుకుందప్ప, శ్రీరాములు,ఈరన్న, నాగేష్, మహేష్ నాయక్, ప్రదీప్ మొదలైన వారందరూ పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ద్వారా వెయ్యి కోట్లు దాటిన ఆదాయం:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లు దాటిన ఆదాయంతెలంగాణ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. అధికారులు తెలిపిన ప్రకారం మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 15.27 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా, వాటిలో 15,894 తిరస్కరణకు గురయ్యాయి. వాటిలో 6.87 లక్షల ప్రాసెస్ అయ్యాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 8.65 లక్షలు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు. ప్రొసీడింగ్స్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58,032గా ఉన్నాయి.

## ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే తిరుగుబాటు చేసి గోల్కొండ ఖిలాను జయించి సామాజిక న్యాయానికి నాయకత్వం వహించాడు.

మన అందరం ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ మన చేసిన చట్టాన్ని పార్లమెంట్ లో సాధించుకోవాలని ఇక్కడికి రావడం జరిగింది.

ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ కి నివాళులు అర్పించుకొని స్ఫూర్తిని పొందాలి

తెలంగాణ ప్రజల ఆకాంక్ష రాహుల్ గాంధీ గారి దిక్సూచి దేశానికి మార్గదర్శకత్వం కాబట్టి సర్వాయి పాపన్న స్ఫూర్తితో మనమంతా ముందుకు పోవాలి.

సర్వాయి పాపన్న తన సైన్యం లో అన్ని వర్గాలను వెంట ఉంచుకొని ముందుకు వెళ్ళారు

బీసీ అనే నినాదంతో తమిళనాడు పోరాట స్ఫూర్తితో 9 షెడ్యూల్ లో చేర్చేలా పోరాడాలి.

## బద్వేల్ లో చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వి,వి నరసింహారెడ్డి అర్బన్ సీఐ రాజగోపాల్

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర బుధవారం బలిజ సంఘ సేవ సమితి ఆధ్వర్యంలో నూతన చలివేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బలిజ సంఘ%శీ% అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య కార్యదర్శి కొంకుల వెంకటరమణ ఉపాధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర పెరుగు వెంకటన్న బలిజ సంఘం మాజీ అధ్యక్షులు డివి వెంకటేశ్వర్లు టిడిపి సీనియర్ నాయకులు సింగసాని బుజ్జి జనసేన నాయకులు మురళి రాయల్ చిన్ని సుబ్బారావు నాగార్జున తోట రాము ప్రశాంత్ మొదలైన వారు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక డంపు పై కోహెడ పోలీసుల కొరడా

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్




అక్రమంగా డంపు చేసిన 8 టన్నుల ఇసుకను పట్టుకున్న కోహెడ పోలీసులు కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారం పై కోహెడ పోలీసులు వెళ్లి డంపును స్వాధీనం చేసుకొని తదుపరి తగిన చర్య గురించి తహశీల్దార్, కోహెడ అప్పగించనైనది.

## మంత్రి పదవి రేసులోకి జానారెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మంత్రి పదవుల రేసులోకి జానారెడ్డి వచ్చారు అయితే ఆయన కోసం కాదు రంగారెడ్డి జిల్లా కోసం ఆయన లేఖ రాశారు. మంత్రి వర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆయన లేఖ రాశారు. నల్లగొండ జిల్లాకు చెందిన జానారెడ్డి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కావాలని, హైకమాండ్ కు సిఫారసు చేయడం వెనుక అంతు బట్టని రాజకీయం ఉందని అనుకుంటున్నారు.రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మాత్రమే గెలిచారు. ఆయన మంత్రి పదవి కోసం సీరియస్ గా ప్రయత్నిస్తున్నారు. కానీ రెడ్డి సామాజికవర్గంలో ఎక్కువ మంది ఆశావహులు ఉండటంతో ఆయన పేరు పరిశీలనలోకి రావడం లేదు. జానారెడ్డి ఇప్పుడు పవర్ ఫుల్ గా కనిపిస్తూండటంతో ఆయనను మల్ రెడ్డి సంప్రదించినట్లుగా తెలుస్తోంది. ఆయన కోసం జానారెడ్డి లేఖ సాయం చేశారని భావిస్తున్నారు.

అదే సమయంలో మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశాలను కూడా దెబ్బకొట్టినట్లుగా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జానారెడ్డి మాటలు అర్థం కానట్లుగానే ఆయన రాజకీయం కూడా అర్థం కాదు. కానీ ఆ రాజకీయానికి లోతెక్కువ అందుకే ఆయన తన ఇద్దరు కుమారులను ఎంపీ ఎమ్మెల్యేలను చేశారు తాను కూడా చక్రం తిప్పుతున్నారు.

# బహుజన సమాజాన్ని స్థాపించిన తొలి పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**




17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారుఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ.
ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. మొఘల్ వైశ్రాయుల నిరంకుశ ఆధిపత్యాన్ని, బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను కాపాడే బాధ్యతలను పోషించిన వీర యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, యువ నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, క్యామరాజు, ఎల్లగౌడు, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గారి 315వ వర్ధంతి సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ముందు ఆయన విగ్రహాన్ని పెట్టి ముసుగు తొలగించకుండా ఉండటాన్ని నిరసిస్తూ , అక్కడే ఆయన వర్ధంతిని నిర్వహించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో మహనీయుల విగ్రహాలపై అగ్రకులాల నాయకులచే రాజకీయ గ్రహణం ఏర్పడిందని, అందుకే %దీ.జ% మహనీయుల విగ్రహాల దగ్గర రాజకీయం చేయకుండా త్వరగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రారంభం చేయాలని కోరుతూ, గౌడ అన్నలపై గౌరవంతో వారి సూచనలతో అందరూ కలిసీ విగ్రహ ప్రారంభ చేసే విధంగా పదిహేను రోజుల్లో ఏదైనా తేదీ ప్రకటించాలని కోరుతూ ఒక విన్నపం చేస్తున్నాము. లేనియెడల మేమే ముందుకు వస్తామని 15 రోజుల్లో కార్యాచరణ చేస్తామని. ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ మార్నింగ్ మానిటరింగ్ మెంబర్ గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, భాస్కర్, సత్యం సాగర్, శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర

## క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళు మనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ
హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఏసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్,
పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణు లు సూచిస్తున్నారు.
మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# దయచేసి ఆ భూములను కాపాడండి



**హైదరాబాద్:** కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యవరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రెటీ-లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ' తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం ఐఈ÷ఖ భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను. కానీ నా పిల్లలు అలాగే మన అందరి పిల్లలకు ఆక్సిజన్ అలాగే త్రాగునీరు కావాలి. అవును మాకు అభివృద్ధి కూడా కావలి, మాకు ఐటి పార్క్, భారీ భవనాలు, వరల్డ్ క్లాస్ సదుపాయాలు కావాలి. కానీ ఈ 400 ఎకరాల ప్రకృతిని, ఫారెస్ట్ ను ధ్వసం చేయకుండా ఆపడానికి మీకు ఏదైనా అవకాశం ఉంటే వెంటనే ఆపేయండి. మీరు పరిపాలిస్తున్నఈ రాష్ట్ర సిటిజన్‌గా అడుగుతున్న ఏదో ఒకటి చేయండి. మన దగ్గర ఎన్నో ఇతర భూములు ఉన్నాయి. మీరందరు నాకంటే ఏంతో సీనియార్స్. మీకు నాకంటే ఏంతో అనుభవం ఉంది. ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇందులో నా స్వార్థం లేదు. ప్లీజ్ ఒకసారి ఆలోచించండి. గతంలో జరిగిన అబివృద్ధి వలనే ఈ రోజు మనం ఇక్కడ ఉన్నాం. కానీ ఆ 400 ఎకరాలు దయచేసి వదిలేయండి. ఒక తల్లిగా అభ్యర్థిస్తున్నాను సదరు అధికారులు ఈ విషయంలో మరోసారి ఆలోచించండి. ఈ నిర్ణయాన్నివెనక్కి తీసుకుంటే మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విన్నవిస్తూ రేణుదేశాయ్ వీడియో రిలీజ్ చేసారు.

# జన్మదిన శుభాకాంక్షలు

**ఉదయం న్యూస్:-**




నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామం మా అబ్బాయి జి.యశ్వంత్ యాదవ్ జన్మదిన సందర్భముగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారి యొక్క కుటుంబ సభ్యులు నాయనమ్మ మిర్త్రీ కృష్ణమ్మ తండ్రి మిర్త్రీ సురేష్, (తెలుగుదేశం నాయకుడు) తల్లి జి.మాధవి (జర్నలిస్ట్), తమ్ముడు జి.శ్రీహర్ష, బాబాయ్ రమేష్, పిన్ని సోమేశ్వరి, పెదనాన్న ఎం.వెంకటేష్, పెద్దమ్మ ఎం.సరస్వతి అక్కలు ఎం.శ్రీవాణి, ఎం అనిత, మామయ్యలు అంజి, ఆనంద్, శ్రీనివాసులు, అత్తమ్మలు సుప్రియ, రాఘవేని, శశికళ, రాజేశ్వరి, మరియు బావలు, మరదలు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారి కుటుంబ సభ్యులు ఆకాంక్షిస్తున్నారు.

# కొండూరు గ్రామంలో ఎలుగుబంటి సంచారం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం కొండూరు గ్రామంలో ఎలుగుబండి సంచారం...భయాందోళనలో గ్రామస్తులు...గత నాలుగు రోజులుగా నల్లకుంట చెరువులోని కంప చెట్ల నుంచి రాత్రి వేళలో గ్రామ వీధుల్లోకి వస్తున్న ఎలుగుబంటి..కుక్కలు వెంబడించటంతో కంపచెట్ల లోకి పారిపోతుందని తెలిపిన గ్రామస్తులు...

## జొన్నగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సి మల్లి కార్జున

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం పరిధిలోని గల జొన్నగిరి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా ఎస్.సి మల్లికార్జున బుధవారం రోజున భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జొన్నగిరి నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని, సమాజంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వాలకు ప్రజా పరిరక్షణకు నిరంతరంగా కృషి చేసే పోలీసులకు అందరు సహకరించాలని ఆయన తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కు జొన్నగిరి పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిద్దిపేట కమిషనరేట్ కమ్యూనికేషన్

## ఇన్స్పెక్టర్ సీఐ గా పదవీ బాధ్యతలు జె. శ్యాంసుందర్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట కమిషనరేట్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జె. శ్యాంసుందర్ మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అభినందించి కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని సూచించారు.

# కళ్లలో కన్నీళ్లే మిగిలాయ్ ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలే: కేసీఆర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని, ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శిం చారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్?లో కేసీఆర్ భేటీ అయ్యారు. ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై నేతలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఎల్కతుర్తిలో సభ ప్రాంగణానికి భూమి పూజ చేయాలని సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం తెలంగాణ ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తూన్నారని, ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలివస్తారని అన్నారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని నేతలను ఆదేశించారు.

## శుభకార్యాల వేళ హిజ్రాల దోపిడీని అరికట్టేదెలా..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ లో హిజ్రాల దోపిడీ పెరిగిపోయింది ఫంక్షన్ ఏదైనా ఇంట్లోకి వచ్చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ బంధువుల ముందు పరువు తీస్తున్నారని నగరవాసులు వాపోతు న్నారు. తాజాగా కూకట్పల్లిలో ఓ ఇంట్లో పూజ జరుగుతుండగా అక్కడికి వచ్చి రూ.8వేలు వసూలు చేశారు. ఆ తర్వాత ఇంటి గుమ్మానికి తమ సంతకం చేసి వెళ్లిపోయారు. ఇలాంటి ఘటనలపై పోలీసులకు ఫిర్యాదు అందించిన చర్యలు లేవని నెట్టింట విమర్శలు వస్తున్నాయి.



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటగా శ్రీకారం.సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం.ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ.సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి . తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుబుధవారం వనపర్తి నియోజకవర్గం లోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, వనపర్తి, మండల కేంద్రాలలోని రేషన్ దుకాణాలలో ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు ధరలకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు.గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని, అక్రమ రవాణా జరిగేదని నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ ఆర్డిఓ ఆయా మండలాల ఎమ్మార్వోలు రేషన్ డీలర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచ ప్రాధాన్యాలతో ప్రజల జీవన ప్రమాణాల మెరుగు

**రాయచోటి, ఏప్రిల్02 :(ఉదయం ప్రతినిధి)**




అన్నమయ్య జిల్లాలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు.రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పంచ ప్రాధాన్యాల లక్ష్యాన్ని నిర్దేశించిందని.ఈ మేరకు వివిధ అభివృద్ధి పథకాలను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.బుధ వారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా నిర్దేశించిన పంచ ప్రాధాన్యాలలో భాగంగాపశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుట, లక్ష్యం మేరకు ఫారం పాండుల నిర్మాణం, పంట కాలువల పూడిక తీత, సాగునీటి చెరువులలో పూడిక తీత, ఉపాధి కూలీలకు సగటు వేతనం రోజుకు కనీసం 290 రూపాయలు ఉండేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు 2025- 26లో మొదటి త్రైమాసికానికి రూ.266 కోట్ల లక్ష్యంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. ఇందులో భాగంగా రూ.85.52 కోట్ల అంచనాతో 11వేల ఫారం పాండ్ల నిర్మాణం, రూ.21.71 కోట్ల అంచనాతో పంట కాలువలలో పూడికతీత, రూ.3.47 కోట్ల అంచనాతో 1034 పశు వుల నీటి తొట్టెల నిర్మాణం, రూ.5.56 కోట్ల ఖర్చుతో సాగునీటి చెరువులలో పూడిక తీయుట, అలాగే రూ.150.43 కోట్ల అంచనాతో వేతన జీవులకు 49 లక్షల పని దినాలు కల్పించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు ఆదాయం చేకూర్చే అతి పెద్ద రంగం లైవ్ స్టాక్ గా గుర్తించడం జరిగింది. దీన్ని మరింత ప్రోత్సహించేందుకు మరియు పశువుల మేత సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఈ ఏడాది పదివేల ఎకరాలలో జిల్లాలో పశుగ్రాసం పెంచేందుకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. ఒక్కొక్క నియోజకవర్గంలో దాదాపు 1500 ఎకరాలు, ప్రతి మండలంలో దాదాపు 500ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ మేరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో పంచాయతీరాజ్ శాఖల భాగస్వామ్యంలో వార్షిక లక్ష్యాలను కూడా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వార్షికంగా రూ.100 కోట్ల అంచనాతో సిసి రోడ్లు, 3వేల మినీ గోకులాలు ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధులు అనుసంధానంతో రూ.243.74 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం. ఇందులో 10 కోట్ల రూపాయల ఖర్చుతో 1272 ఫాం పాండ్లను పూర్తి చేశాం. 15 కోట్ల రూపాయలతో 1125 పశువుల మినీ గోకులం షెడ్లను పూర్తి చేసుకుని ప్రగతిలో రాష్ట్రంలో మూడవ స్థానం సాధించాం. అలాగే రూ73 కోట్లతో 322.78 కిమీ సప్లై చానల్స్ పనులు పూర్తి చేశారు. జిల్లాలో 2027 మంది రైతులకు సంబంధించి 3600 ఎకరాలలో రూ.42 కోట్లతో ఉపాధి హామీ క్రింద ఉద్యాన పంటల పనులు చేసాం. రూ. 74 లక్షల ఖర్చు 75 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్, 26 ఎకరాలలో బ్లాక్ ప్లాంటేషన్, 15 ఎకరాలలో ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ చేయడం జరిగింది. అలాగే రూ. 4.37 కోట్లు ఖర్చు చేసి 1232 మంది రైతులకు సంబంధించి 1068 ఎకరాలలో పశు గ్రాసం సాగు చేయడం జరిగింది. అదేవిధంగా రూ. 35 కోట్లతో 1598 చెరువులలో పూడికతీత పనులు, రూ.68 కోట్లు అంచనాతో 174 కిమీల సిసి రోడ్లు నిర్మించడం లక్ష్యం కాగా... ఇప్పటికే 150కిమీల సిసి రోడ్లు నిర్మించుకున్నామని వివరించారు. అటవీ పరిధిలోని రహదారులకు అనుమతులు వచ్చిన వెంటనే అవి కూడా పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్ఠంగా అమలు చేసి జీవనోపాదులను వృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా 2024-25లో (గత ఏడాది) రూ.308.47 కోట్లు ఉపాధి హామీ నిధులను ఖర్చు చేయడం జరిగింది. ఇందులో 88 లక్షల పని దినాలు ఉపాధి కల్పించి వేతనాల కింద దాదాపు రూ.230 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ రూ.78.47 కోట్లు చెల్లించి 95 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే 1.53 లక్షల కుటుంబాలకు, 2.31 లక్షల వేతన జీవులకు ఉపాధి పనులు కల్పించామని, రోజుకు సగటు వేతనం రూ.261 చెల్లించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నీటి ఎద్దడి నివారించడానికి రూ.7.95 కోట్లతో కంటిన్యూజెన్సీ ప్రణాళికను ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం 116 గ్రామాలలో నీటి సరఫరా జరుగుతోందన్నారు, వేసవి దృష్ట్యా రాబోయే కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి నివారించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు నాలుగు నుంచి ఐదువేల పంపుసెట్లు ఉండగా, ఇందులో దాదాపు 1500 పంపు సెట్లకు మరమ్మత్తులు చేయించామని, డిఎంఎఫ్ పథకం ద్వారా బోర్ వెల్స్ చేపట్టడం జరుగుతుందని, అలాగే సిపిడబ్ల్యు స్కీం సక్రమంగా పనిచేసేలా ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 19 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, అయితే రబీ సీజన్ లో నమోదైన వర్షపాతం ఆధారంగా నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం కరువు మండలాలను ప్రకటించలేదని పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఏడిబి పథకం కింద జిల్లాలో 380 కిలోమీటర్ల మేర ప్రాధాన్యత రోడ్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.

# ఊరుకొండ బాధితురాలి ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి.దేవాలయాల పరిసర ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై పెరిగిన లైంగిక దాడులు.శాంతి భద్రతలు కాపాడడంలో ప్రభుత్వం విఫలం. నందిమల్ల.శారద బి.ఆర్.ఎస్ మహిళా నాయకులుమాజీ కౌన్సిలర్. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళకు రక్షణ కరువైందని నందిమల్ల.శారద ఆవేదన వ్యక్తం చేశారు. ఊరుకొండ అంజనేయ స్వామిని దర్శించుకొన్న మహిళపై దుండగులు అత్యాచారం చేయడం దారుణమని అన్నారు.పవిత్ర దేవాలయాల పరిసరాలలో మహిళపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరం అని ఈ సంఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆమెకు ఎక్సగ్రేసియ ,ప్రభుత్వ ఉద్యోగం కల్పించి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. గతములో దేవాలయములో పనిచేస్తున్న ప్రైవేట్ ఉద్యోగి అనేక అక్రమాలకు పాల్పడడం అతనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని రాజధాని నడిబొడ్డులో విదేశీ మహిళపై అత్యాచారాము జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలని నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.

# బాచిమంచి కళావాహిని స్వర రాగ మంజరి ప్రారంభం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 02**



: పల్నాడు జిల్లా మండల కేంద్రమైన పిడుగురాళ్లలోని కళ్యం టౌన్షిప్ శ్రీనిలయం సెల్లార్‌లో ఉగాది పండుగను పురస్కరించుకొని బాచిమంచి కళావాహిని స్వర రాగ మంజరి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపకులు బాచిమంచి శ్రీనివాస్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి పలువురు పెద్దలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. కళ్యం టౌన్షిప్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆకట్టుకునేలా మార్చారు. ఉగాది పంచాంగ శ్రవణంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అనేక రకాల పాటలు ఆలపించారు. గాయనీ గాయకులు తమ సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో బాచిమంచి శ్రీనివాస్ కుమార్, రాజశేఖర్, సురేఖ, ఏడుకొండలు, సాంబయ్య సహా పలువురు ఔత్సాహిక కళాకారులు పాల్గొన్నారు. సాము లపాటి హనుమంత రావు వ్యాఖ్యానం అందించి కార్యక్రమానికి మరింత రక్తి కట్టించారు. ఈ సందర్భం గా బాచిమంచి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతుంటారు. అలాంటి సమయంలో నెలకి ఒకసారి సంగీత మరియు సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహిస్తే మనసుకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది అని, ఇది మా తొలి కార్యక్రమం, దీన్ని విజయవంతం చేసిన అపార్ట్మెంట్ వాసులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, భవిష్యత్తులో నిర్వహించబోయే ప్రతి కార్యక్రమానికి అందరి సహకారం ఇలానే కొనసాగాలని కోరారు.

# విష్ ఇంగ్లిష్ రాత పరీక్షలో విద్యార్థుల కు ప్రశంస పత్రాలు జె కె ఎల్ ఎస్ పాఠశాలలో విష్ ఇంగ్లీష్ వేడుకలు




**కౌతాళం ఉదయం న్యూస్**

:విష్ ఇంగ్లిష్ లో బాగా వ్రాసిన విద్యార్థి ని విద్యార్థుల కు సర్పంచ్ పాల్ దినకర్. మరియు నాయకులు చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందించారు. బుధవారం గ్రామంలోని స్థానిక జే కే ఎల్ ఎస్ ఇంగ్లిష్ మీడియం యుపి స్కూల్ పాఠశాలలో విష్ ఇంగ్లిష్ రాత పరీక్ష ధ్రువపత్రాలను పాఠశాల కరస్పాండెంట్ యు లింగన్న పాఠశాల సిబ్బంది విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది వారి సమక్షంలోనే విద్యార్థులు వ్రాత పరీక్షలు చేసిన తప్పులను చూపించడం జరిగింది. విద్యార్థుల చేతి వ్రాతలో మార్పు కోసం విష్ ఇంగ్లిష్ పరీక్షలను నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ చెప్పారు.

# నువ్వు దేవుడయ్యా వంటమనిషికి రూ.కోటి..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా వీలునామా గురించి మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. తనకు ఎప్పటి నుంచో వంట వండిపెడుతున్న కుక్ రజన్ షాకు ఆయన రూ.
కోటి ఇచ్చారు. అందులో రూ. 51 లక్షల రుణ మాఫీ కూడా ఉంది. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ.66 లక్షలు, సెక్రటరీ డెల్నాజుకు రూ.18 లక్షలు రుణం మాఫీ చేశారు. తన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ శంతను నాయుడుకు ఎంబీఏ కోసం పొడిగించిన రూ.కోటి రుణాన్ని రతన్ టాటా మాఫీ చేశారు. పార్ట్ టైమ్ హెల్పర్లు, కార్ క్లీనర్లకు రూ. లక్ష పంపిణీ చేయాలని కూడా ఆయన వీలునామాలో నిర్దేశిస్తున్నారు. రతన్ టాటా తన దుస్తులను ఎన్జీవో కు విరాళంగా ఇవ్వాలని టాటా 2022 ఫిబ్రవరి 23 నాటి తన వీలునామాలో పేర్కొన్నారు. తద్వారా వాటిని పేదలకు పంపిణీ చేయవచ్చు. బ్రూక్స్ బ్రదర్ షర్టులు, హెర్మ్స్ టైలు, పోలో, డాక్స్, బ్రియోని సూట్లు వంటి బ్రాండ్లను రతన్ టాటా ధరించేవారు. రతన్ టాటా పెంపుడు జంతువు టిటో గురించి వీలునామాలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. జర్మన్ షెపర్డ్ కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. ప్రతి త్రైమాసికానికి రూ.30వేల చొప్పున వాటికి ఖర్చే చేసేలా నిధులను ఇవ్వాలని తన వీలునామాలో రాశారు.బాంబే హైకోర్టులో పిటిషన్లు:అటు తన సవతి సోదరీమణులు అయిన శిరీన్ జజీభోయ్, దియానా జజీభోయ్ పేరు మీద రూ.800 కోట్లు రాశారు రతన్ టాటా. ఇందులో ఫిక్స్ డిపాజిట్లు, స్టాక్స్తో పాటు ఖరీదైన వాచ్లు, పెయింటింగ్స్ వంటి విలువైన వస్తువులున్నాయి. ఇక టాటా గ్రూప్ మాజీ ఉద్యోగి, రతన్ కు అత్యంత సన్నిహితుడైన మోహిన్ ఎం. దత్తాకు కూడా ఏకంగా
రూ.800 కోట్ల విలువైన ఆస్తులు రాసిచ్చారు. కాగా రతన్ టాటాకు రూ.10వేల కోట్ల ఆస్తులుండగా, రూ.3800 కోట్లను దానధర్మాలకు ఇచ్చేశారు. 2022 ఫిబ్రవరి 23న రాసిన ఈ వీలునామా ప్రకారం ఆస్తుల కేటాయింపు జరగాల్సి ఉంటుంది. ఇప్పటికే దీనిపై బాంబే హైకోర్టులో పిటిషన్లు ధాఖలైంది ఇదంతా పూర్తయ్యేసరికి మరో ఆరు నెలలు పడుతుంది.

# మంత్రి నార లోకేశ్ ను కలిసిన వంతాల నాగేశ్వరరావు

**(అరకులోయ ఉదయం న్యూస్)**



రాష్ట్ర ఐటీ మానవవనరుల శాఖ మంత్రి నార లోకేశ్ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతా ల నాగేశ్వరరావు సోమవారం అనకాపల్లి లో మర్యాదపూర్వకంగా కలిశారు అరకు నియోజకవర్గం డంబ్రిగూడ మండలం లో పలు సమస్యలు పై విన్నవించారు పర్యాటక ప్రాంతమైన చాపరాయి బ్రిడ్జి కితలంగి పంచాయతీ పరిశీల గెడ్డ దగ్గర బ్రిడ్జి పోతంగి పంచాయతీ అమలగూడ కాజ్వే కితలంగి నుండి ఇసుక గరువు వరకు బిటి రోడ్డు మంజూరు చేయాలని ఐటీ మానవవనరుల శాఖ మంత్రి నార లోకేశ్ కు అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల టీఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు సిదరి పవన్ కుమార్ టిడిపి సినియర్ నాయకులు నాయుడు తదితరులు పాల్గొన్నారు

# అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం:

**అదిలాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మహిళలకు ఎలాంటి సమస్యలున్న ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలి
మహిళలు కళాశాలల నందు ఉద్యోగ స్థలాల నందు వేధింపులపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలి.
షీ టీం ను సంప్రదించవలసిన నెంబర్ 8712659953
గత నెలలో జిల్లా వ్యాప్తంగా 34 అవగాహన కార్యక్రమాలు, 3 - ఈ పెట్టి కేసులు, 1 ఎఫ్ఐఆర్ కేసు నమోదు:
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలియజేశారు. మహిళలు, విద్యార్థిని లకు ఉద్యోగస్థలాల నందు కళాశాలల నందు ఎలాంటి సమస్యలున్న వేధింపులు ఉన్న జిల్లా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. షీ టీం బృందాలని సంప్రదించడానికి 24 గంటలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ను 8712659953 తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గత నెలల నందు 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఫిర్యాదులు అందిన వాటిలో మూడు ఈ పెట్టి కేసులు మరియు మావల పోలీస్ స్టేషన్ నందు ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఐదుగురు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా గల అన్ని పాఠశాలలు కళాశాలలో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థినిలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, మహిళలపై సైబర్ నేరాలు జరుగు పద్ధతులను, మహిళా చట్టాలపై నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు.



# జర్మనీ కీలక ప్రకటన..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో సెషన్లో కూడా లాభాల్లో ముగిశాయి. దీంతో ఇటీవలి వరుస ఒడుదొడుకులకు బ్రేక్ పడినట్లయింది. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. కనిష్ట స్థాయిల నుంచి స్టాక్స్ పుంజుకుంటున్నాయి. దీంతో మార్కెట్లు లాభాల్లో ముగుస్తున్నాయి. అయితే బుధవారం సెషన్లో డిఫెన్స్ స్టాక్స్ దూసుకెళ్లాయి.

అంతర్జాతీయంగా ఒడుదొడుకులు ఉన్నప్పటికీ.. భారత స్టాక్ మార్కెట్ సూచీలు మార్చి 19 సెషన్లో పుంజుకున్నాయి. దీంతో వరుసగా మూడో రోజు కూడా లాభాల్లోనే స్థిరపడ్డాయి. ముఖ్యంగా ఇటీవల అంతర్జాతీయంగా అనిశ్చిత సంకేతాల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు వరుసగా కొన్ని సెషన్లు పడిపోగా.. షేర్లు కనిష్ట స్థాయిలకు పతనమయ్యాయి. అందుకే ఇప్పుడు కనిష్ట ధరల వద్ద కొనుగోళ్లు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. ఫైనాన్షియల్ స్టాక్స్, హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు.. మార్కెట్లకు ఊతమిచ్చాయి. ఐటీ సహా ఎఫ్ఎంసీజీ షేర్లు మరోసారి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇవాళ బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 148 పాయింట్లు పెరగ్గా.. 75,449 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 73 పాయింట్లు పుంజుకొని 22,907 వద్ద సెషన్ ముగించింది.

అయితే ఇక్కడ బుధవారం సెషన్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది డిఫెన్స్ సెక్టార్ స్టాక్స్ గురించి. అవును ఇవి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాయి.

చాలా వరకు రాణించాయి. కొన్ని స్టాక్స్ 10 శాతం, 20 శాతం వరకు పెరగడం విశేషం. ఒకవైపు రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయెల్- హమాస్ వంటి యుద్ధాలు జరుగుతుండటం.. వాణిజ్య యుద్ధ భయాలు పెరిగిపోతుండటం.. అమెరికాతో కెనడా, మెక్సికో, చైనా పోరు వంటి పరిణామాల నేపథ్యంలో తాజాగా జర్మనీ కీలక ప్రకటన చేసింది. సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా.. సైనిక వ్యయం పెంచింది. ఈ మేరకు జర్మన్ చట్టసభ సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు.

ఈ డెవలప్‌మెంట్‌కు తోడు.. దేశీయ మార్కెట్లలో ర్యాలీ రక్షణ రంగం స్టాక్స్ పుంజుకునేందుకు దోహదం చేసిందని నిపుణులు చెబుతున్నారు. గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ షేర్ ధర ఒక్క సెషన్లోనే 20 శాతం పెరిగింది. మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ షేర్ ధర 10 శాతానికిపైగా పెరిగింది. భారత్ డైనమిక్స్ షేర్ 6 శాతానికిపైగా పెరగ్గా.. కొచ్చిన్ షిప్ యార్డ్ షేరు 8 శాతానికిపైగా పెరిగింది. ఇంకా పారస్ డిఫెన్స్ 5 శాతం, హెచ్ఏఎల్ 4.5 శాతం దూసుకెళ్లింది.

16- స్టాక్స్ ఉన్న నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ 5 శాతం పెరిగింది. ఒక్క స్టాక్ కూడా ఇందులో నష్టపోకపోవడం గమనార్హం.

వీటితో పాటుగా మిశ్రా ధాతు నిగమ్, డేటా ప్యాట్రన్స్ (ఇండియా), డీసీఎక్స్ సిస్టమ్స్, టెక్నాలజీస్, డైనమేటిక్ టెక్నాలజీస్, అస్త్ర మైక్రోవేవ్, జెన్ టెక్నాలజీస్ ప్రొడక్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, సోలార్ ఇండస్ట్రీస్ ఇవన్నీ కూడా పుంజుకున్న వాటిల్లో ఉన్నాయి.

# ఎక్కడ గ్రాము బంగారం ధర ఎంతుందంటే?



ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో.. అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనం సంకేతాల నేపథ్యంలో.. అంతర్జాతీయ అనిశ్చితి సంకేతాల నేపథ్యంలో బంగారం ధరలు రోజురోజుకూ సరికొత్త గరిష్టాల్ని తాకుతున్న సంగతి తెలిసిందే. దేశీయంగా కూడా గరిష్ట స్థాయిల్లోనే ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోని ప్రముఖ జువెల్లరీల్లో బంగారం ధర గ్రాముకు ఎంత ఉందో చూద్దాం.

బంగారం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సామాన్యులు ఇప్పుడు కొనాలంటేనే భయపడుతున్నారని చెప్పొచ్చు. అంతలా హద్దుఅదుపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ఇప్పుడు దేశీయంగా 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరింది. లేటెస్ట్ ట్రేడింగ్ సెషన్లో దీని ధర 10 గ్రాములకు ఏకంగా రూ. 90 వేల మార్కు కూడా దాటేసింది. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాలు ఇలా గోల్డ్ రేట్లు పెరిగేందుకు కారణమవుతోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠినమైన సుంకాల నిర్ణయాలు బంగారం ధరలు పెరిగేందుకు కారణమైంది. ట్రంప్ మొదట మెక్సికో, కెనడా, చైనాలపై దిగుమతి సుంకాలు ప్రకటించడం తర్వాత.. స్టీల్, అల్యూమినియంపై అన్ని దేశాలపైనా సుంకాల ప్రకటన.. ఆ తర్వాత ప్రతీకార సుంకాలు.. ఇవన్నీ వాణిజ్య యుద్ధ భయాల్ని పెంచాయి. ఇంకా.. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ మందగమనం భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే డాలర్ విలువ పడిపోతోంది. ఇలా సంక్లిష్ట, సంక్షోభ పరిస్థితుల్లో ఎప్పుడైనా సురక్షిత పెట్టుబడి సాధనంగా బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. పెట్టుబడిదారులు కూడా బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో రేట్లు భారీగా పెరుగుతూ పోతున్నాయి. ఇదే సమయంలో బంగారం ధరలు పెరుగుతున్న క్రమంలో కొందరు తమ దగ్గర ఉన్న పాత బంగారు ఆభరణాల్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఇండియాలో బంగారం విక్రయించాలంటే ఆలోచించాల్సిందే. ఎందుకంటే ఇక్కడ తరుగు ఛార్జీలు, టాక్సులు, ఇతర ఛార్జీలు వర్తిస్తాయి. ఇవన్నీ కోతలు ఉంటాయి. అందుకే.. మీరు కొన్నప్పుడు విలువ ఎంత ఉంది.. ఇప్పుడు ఎంత ఉంది అనేది తెలుసుకోవాల్సి ఉంటుంది.

ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు (31.10 గ్రాములు) ఇటీవల 3 వేల డాలర్ల మార్కు దాటగా.. ఇప్పుడు 3040 డాలర్లు దాటి రికార్డులు సృష్టిస్తోంది. ఇక హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల పసిడి ధరలు వరుసగా రూ. 82,900బీ రూ. 90,440 వద్ద ఉన్నాయి. ఇవి కూడా ఆల్ టైమ్ గరిష్ట ధరలే.

దేశంలోని ప్రముఖ జువెల్లరీల్లో గ్రామ్ గోల్డ్ ధర ఎంత ఉందో చూద్దాం. తనిష్క్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ జువెల్లరీ రేటు గ్రాము రూ. 8,350 పలుకుతోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సహా జోయాలుక్కాస్, లలితా జువెల్లరీల్లో పసిడి ధర గ్రాముకు రూ. 8,290 వద్ద ఉంది. అయితే ఇది వాస్తవ ధర కాదని గుర్తుంచుకోవాలి. దీనిపై మీరు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు.. మేకింగ్ ఛార్జీలు, 3 శాతం జీఎస్టీ, హాల్ మార్క్ ఛార్జీలు వంటివి అదనంగా పడతాయి. అందుకే కొనే ముందు ఇవన్నీ పరిశీలించాల్సి ఉంటుంది. బంగారం తుది ధరను నిర్ణయించేందుకు ఫార్ములా ఉంటుంది.

# యూపీఐ ట్రాన్సాక్షన్స్‌పై ప్రోత్సాహకాలు..

చిన్న యూపీఐ లావాదేవీలకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన.. కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. తాజా నిర్ణయం ద్వారా చిన్న వ్యాపారులు లబ్ధి పొందనున్నారు. యూపీఐ లావాదేవీలపై 0.15 శాతం చొప్పున ప్రోత్సాహకాలు అందుతాయి.

చిన్న యూపీఐ ట్రాన్సాక్షన్స్‌ను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఇందుకోసం.. రూ.1500 కోట్లు కేటాయించింది. తక్కువ విలువ కలిగిన యూపీఐ లావాదేవీలకు ఈ ఇన్సెంటివ్ స్కీమ్ కింద ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. చిన్న వ్యాపారులకు యూపీఐ లావాదేవీలను ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ వ్యక్తి నుంచి వ్యాపారికి ట్రాన్సాక్షన్ చేసిన సమయంలో ఇన్సెంటివ్ అందుతుందన్నమాట. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఈ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉంటాయి. దీని కోసం కేబినెట్ రూ.1500 కోట్లు కేటాయించింది. ఈ ప్రోత్సాహకాల వల్ల చిన్న వ్యాపారులకు లాభం చేకూరుతుంది.

ఒక్కమాటలో చెప్పాలంటే.. యూపీఐ లావాదేవీలకు అనుమతించినందుకు.. చిన్న వ్యాపారులు ఒక్కో ట్రాన్సాక్షన్‌పై 0.15 శాతం ప్రోత్సాహం పొందుతారు. అంతకంటే ఎక్కువ మొత్తం లావాదేవీలపై మాత్రం ప్రోత్సాహకాలు ఉండవు. ఇక ఈ మొత్తం.. ప్రతి త్రైమాసికాల్లో బ్యాంకులు ఎలాంటి షరతులు లేకుండా క్లెయిమ్ మొత్తంలో 80 శాతం వరకు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూపీఐ లావాదేవీలకు %వీణ=% ఛార్జీలు లేవు. వచ్చే ఏడాది కూడా ఈ పథకం కొనసాగుతుందని మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు.

ఇక ఇక్కడ చిన్న మొత్తంలో ట్రాన్సాక్షన్స్ అంటే గరిష్టంగా రూ. 2 వేల లోపు చేసే ట్రాన్సాక్షన్స్‌పైనే ప్రోత్సాహకాలు అందుతాయని గుర్తుంచుకోవాలి. చిన్న వ్యాపారులకు మాత్రమే ఇక్కడ ప్రయోజనం చేకూరుతుందన్నమాట. వీరికి రూ. 2 వేల వరకు ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్) ఛార్జీలు లేవు. ఇన్సెంటివ్ 0.15 శాతంగా ఉంది. రూ. 2 వేల పైన విలువ చేసే యూపీఐ లావాదేవీలపైనా చిన్న, పెద్ద వ్యాపారులకు ఎవరికీ ఎండీఆర్ ఛార్జీలు లేవు. ఇన్సెంటివ్స్ కూడా లేవు.

సులువుగా డబ్బులు పంపడానికి, భద్రంగా ఉండడానికి, త్వరగా డబ్బు చేతికి రావడానికి డిజిటల్ చెల్లింపులు ఉపయోగపడతాయి. దీనివల్ల రుణం తీసుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది.

సామాన్య ప్రజలు.. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా సులువుగా డబ్బులు పంపుకోవచ్చు.

చిన్న వ్యాపారులు కూడా ఎలాంటి ఖర్చు లేకుండా యూపీఐ సేవలను ఉపయోగించుకోవచ్చు. చిన్న వ్యాపారులు ధరల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు కాబట్టి.. వారికి చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలు ఇస్తుంది. ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తోంది. డిజిటల్ రూపంలో లావాదేవీలు చేయడం వల్ల లెక్కలు చూపడానికి సులువుగా ఉంటుంది. అంటే డిజిటల్ ట్రాన్సాక్షన్స్ చేయడం ద్వారా.. నగదు వాడకం తగ్గించాలనేది ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇదే సమయంలో రూ.10,601 కోట్లతో అసోంలో కొత్త అమ్మోనియా యూరియా కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అప్పుడు దిగుమతుల పై ఆధారపడటం తగ్గుతుందని మంత్రి చెప్పారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రూ.2,790 కోట్లు కేటాయించారు. నవీ ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ పోర్ట్‌ను నేషనల్ హైవేతో కలుపుతూ 6 లైన్ రహదారి నిర్మాణానికి రూ. 4,500 కోట్లు కేటాయించింది.

# ఇవాళ అప్పర్ సర్క్యూట్!

స్టాక్ మార్కెట్లలో ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో.. ఏది ఎప్పుడు పడుతుందో ముందుగానే ఊహించడం చాలా కష్టం. కొన్ని చిన్న చిన్న కారణాలతో కూడా పడిపోయేవి ఉంటాయి. కంపెనీ చేసే చిన్న ప్రకటనతో కూడా పుంజుకునేవి ఉంటాయి. కానీ ఒక స్టాక్ మాత్రం వరుస సెషన్లలో లోయర్ సర్క్యూట్లు కొట్టి.. ఇవాళ కూడా లోయర్ సర్క్యూట్లోనే ప్రారంభమై చివరకు అప్పర్ సర్క్యూట్ తాకింది. అయినా ఇది ఈ ఏడాదిలో భారీగా పడిపోవడం గమనార్హం. చాలా వరకు స్టాక్స్.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇస్తాయని భావిస్తుంటారు. ఆయా కంపెనీల పనితీరు నుంచి ఫలితాలు, ప్రకటనలు, వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణలు ఇలా అన్నీ తెలుసుకొని సరైన సమయంలో నిపుణుల సలహాతో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేయాలి. ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కంపెనీపై వచ్చే చిన్న చిన్న ప్రకటనలు కూడా షేర్ ధరలో భారీ మార్పునకు కారణమవుతుంటాయి. అయితే ఇది మాత్రం భారీగా పడిపోయింది. అవును జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్లు ఇవాళ్టితో చూస్తే ఒక దశలో వరుసగా 16 సెషన్లు లోయర్ సర్క్యూట్ కొట్టింది. మార్చి 19 సెషన్ ఆరంభంలో 5 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టిన స్టాక్ రూ. 224.90 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరింది.

# సునీతా విలియమ్స్‌ను నేను అందుకే కలవలేదు..

9 నెలల పాటు అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు బుధవారం రోజే సురక్షితంగా తిరిగి భూమ్మీదకు వచ్చారు. అంతరిక్షం నుంచి బయలుదేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ కాప్సూల్ బుధవారం రోజు తెల్లవారుజామున ఫ్లోరిడా తీరంలో క్షేమంగా ల్యాండ్ కాగా.. ప్రపంచం అంతా ఊపిరి పీల్చుకుంది. అయితే వీరి రాక కోసం ఎంతగానే కృషి చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం దీనిపై స్పందించలేదు. ముఖ్యంగా వీరిని ఇప్పటి వరకు కలవలేదు. అయితే తాజాగా అందుకు గల కారణాలను వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.



9 నెలల పాటు అంతరిక్షంలోనే చిక్కుకున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు ఎట్టకేలకు తిరిగి భూమ్మీదకు వచ్చారు. సుదీర్ఘ కాలం పాటు అక్కడే ఉన్న వీరు బుధవారం రోజు తెల్లవారు జామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో క్షేమంగా ల్యాండ్ అయ్యారు. వ్యోమగాములు సురక్షితంగా భూమి మీదకు రావడంతో.. ప్రపంచం అంతా ఊపిరి పీల్చుకుంది. అయితే వీరి రాక కోసం ఎంతగానే కృషి చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అయితే దీనిపై ఇప్పటి వరకు స్పందించలేదు.

ముఖ్యంగా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లను కనీసం కలవలేదు. శ్వేత సౌధానికి కూడా ఆహ్వానించ లేదు. అయితే దీనిపై ఆయనకు మీడియా ప్రతినిధి నుంచి ప్రశ్న ఎదురు కాగా.. షాకింగ్ సమాధానం చెప్పారు. తాను వారిని కలవకపోవడానికి, వైట్‌హౌస్‌కు రమ్మని పిలవక పోవడానికి ఓ కారణం ఉందని చెప్పుకొచ్చారు. మరి ఆ కారణం ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు ఇంతకాలంగా అంతరిక్షంలో ఉన్నారని.. అక్కడ మానవ శారీరక స్థితిలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయని ట్రంప్ చెప్పారు. శరీరం తేలికగా కదులుతుందని.. మారుతుందని వివరించారు. అలాగే గురుత్వాకర్షణ శక్తి ఉండదని.. ఆ పరిస్థితుల నుంచి వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు భూమికి చేరుకున్నారని చెప్పారు. ఇక్కడి వాతావరణానికి మళ్లీ వారు అలవాటు పడడం అంత సులభం కాదని చెబుతూనే.. వారికి కాస్త సమయం ఇవ్వాలని భావించినట్లు చెప్పారు.

**అప్పుడే వారిద్దరినీ ఓవల్ ఆఫీసుకు ఆహ్వానిస్తా..!**

వారికి వైద్య సేవలు చాలా ఉపయోగం అని భావించడం వల్లే తాను ఈరోజు వెళ్లి వారిని కలవలేదని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా శ్వేత సౌధానికి ఆహ్వానించాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ.. దీన్ని మనసులో పెట్టుకునే పిలవలేదన్నారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా ఆహ్వానిస్తానని.. అయితే అందుకు ఇంకా చాలా సయమం ఉందని చెప్పారు. వ్యోమగాముల ఇద్దరి పరిస్థితి పూర్తిగా మెరుగు పడిన తర్వాత ఓవల్ ఆఫీసుకు పిలుస్తానని చెప్పారు.

**ట్రంప్ మాటిచ్చారు.. నిలబెట్టుకున్నారు..: శ్వేత సౌధం**

మరోవైపు తాజాగా శ్వేతసౌధం.. వ్యోమగాములు తిరిగి సురక్షితంగా భూమిని చేరుకోవడంపై సోషల్ మీడియా వేదికగా స్పందించింది. హామీ ఇచ్చారు.. నిలబెట్టుకున్నారని రాసుకొచ్చింది. 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ట్రంప్ సురక్షితంగా కిందకు తీసుకొచ్చారని వివరించింది. అలాగే ఇందుకోసం సహకరించిన ఎలాన్ మస్క్, స్పేస్ ఎక్స్, నాసాకు కృతజ్ఞతలు తెలిపింది.


> 9 నెలల పాటు అంతరిక్షంలోనే చిక్కుకున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు ఎట్టకేలకు తిరిగి భూమ్మీదకు వచ్చారు. సుదీర్ఘ కాలం పాటు అక్కడే ఉన్న వీరు బుధవారం రోజు తెల్లవారు జామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో క్షేమంగా ల్యాండ్ అయ్యారు. వ్యోమగాములు సురక్షితంగా భూమి మీదకు రావడంతో.. ప్రపంచం అంతా ఊపిరి పీల్చుకుంది.

# గంటకు పైగా ఫోన్ పట్టుకునే కూర్చున్న అమెరికా అధ్యక్షుడు!

రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా గట్టిగానే కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్ దేశాధ్యక్షుడితో మాట్లాడి అతడిని నెల రోజుల పాటు కాల్పులు జరపకుండా ఆపగల్గిన ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌తో కూడా మంగళ వారం రోజు గంటకుపైగా ఫోన్‌లో చర్చలు జరిపారు. అయితే ఈ సమయంలో పుతిన్.. ట్రంప్‌ను గంటపాటు వేచి చూసేలా చేశారని తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన లైవ్‌లోకి వచ్చేందుకు దాదాపు 60 నిమిషాల సమయం తీసుకున్నట్లు సమాచారం. ఆ పూర్తి వివరాలు మీకోసం.

రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపేందుకు అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలానే కష్ట పడుతున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చించి ఆయన్ను నెల రోజుల పాటు కాల్పుల విరమణకు ఒప్పించిన ట్రంప్.. మంగళ వారం రోజు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈక్రమంలోనే పుతిన్.. అమెరికా అధ్యక్షుడిని గంట సేపు వెయిట్ చేయించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన లైన్‌లోకి వచ్చేందుకు 60 నిమిషాలకు పైగా సమయం తీసుకున్నట్లు సమాచారం. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఇటీవలే ఉక్రెయిన్ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చించిన ట్రంప్.. నెల రోజుల పాటు కాల్పుల విరమణకు ఆయన్ను ఒప్పించారు. అయితే ప్రస్తుతం ఉక్రెయిన్ ఎలాంటి దాడులు చేయకుండా మిన్నకుంటుండగా.. రష్యా మాత్రం యుద్ధాన్ని కొనసాగిస్తూనే వస్తోంది. అయితే తాజాగా ట్రంప్ మరోసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చించారు. ముఖ్యంగా ఫోన్ చేసి మరీ ఆయనతో మాట్లాడారు.



మంగళ వారం రోజు ఈ ఇద్దరు నేతలు గంటకు పైగా చర్చించుకోగా.. పుతిన్ ట్రంప్‌ను గంటసేపు నిరీక్షించేలా చేశారని తెలుస్తోంది.

ట్రంప్‌నే గంట సేపు వేయించారంటూ జాతీయ మీడియాలో కథనాలు రాగా.. దీనిపై రష్యా అధ్యక్షుడు ప్రెస్ సెక్రటరీ దిమిత్ర పెస్కోవ్ స్పందించారు. ట్రంప్ ఏ సమయంలో ఫోన్ చేస్తారనే విషయం తమ అధ్యక్షుడికి తెలియకపోవడం వల్ల ఈ అసౌకర్యం కల్గిందన్నారు. యుద్ధం విషయంలో డొనాల్డ్ ట్రంప్.. వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన చర్చలు దాదారు 2 గంటలు ఆలస్యం అయ్యాయని అమెరికా అధ్యక్ష భవనం కూడా తెలిపింది.

3 సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధాన్ని విరమింపజేయంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజుల పాటు దాడులు నిలిపి వేసేలా చూడాలని అమెరికా, రష్యా నిర్ణయించాయని పేర్కొంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం సోషల్ మీడియా వేదికగా దీనిపై స్పందించారు. పరస్పరన 175 మంది యుద్ధ ఖైదీలను బుధవారమే అప్పగించుకోనున్నట్లు తనకు పుతిన్ చెప్పారని ట్రంప్ వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన 23 మంది ఉక్రెయిన్ సైనికుల్ని కూడా రష్యా అప్పగించబోతుందన్నారు.

# అనుచరుడికి పట్టిన గతే హాఫీజ్ సయీద్‌కు.. విదేశాంగ నిపుణులు జోస్యం!

ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకున్న దాయాది.. ముష్కర మూకలకు రక్షణ కల్పిస్తూ.. భారత్‌లో అలజడికి చేయని ప్రయత్నం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోనన పాకిస్థాన్.. కశ్మీర్‌లో అశాంతికి చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. సాక్షాత్తు పాక్ సైన్యం వారికి రక్షణ కల్పిస్తోంది. అయితే, అత్యంత భద్రత మధ్య రక్షణ పొందుతున్న ఉగ్రవాదులు.. ఇటీవల ఒక్కొక్కరిగా గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమవుతున్నారు. గతవారం కుల్‌భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనుకున్న మతపెద్ద హతమయ్యాడు.



26/11 ముంబయి దాడుల సూత్రధారి, లష్కరే తొయిబా సంస్థ చీఫ్ హాఫీజ్ సయీద్ ప్రధాన అనుచరుడు అబూ ఖతల్‌ను గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమైన విషయం తెలిసిందే. అయితే, సయీద్‌కు కూడా అలాంటి గతే పడుతుందని విదేశీ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రముఖ నిపుణుడు రవీంద్ర సచ్‌దేవా ఏఎన్ఐతో మాట్లాడుతూ.. అబూ ఖతల్ హత్య అనేది లష్కరే తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్, ఇతర ఉగ్రవాదులను ట్రాక్ చేస్తున్నవారు వారిని సమీపిస్తున్నట్టు సంకేతాలు వెలువరిస్తోందని అన్నారు.

'హాఫీజ్ సయీద్ ప్రదాని అనుచరుడు హతమయ్యాడంటే.. ఉగ్రవాదుల కదలికలను నిశితంగా గమనిస్తోన్నవారు వారికి చేరువయ్యారని అర్థం.. కత్తిపట్టినోడు అదే కత్తికి బలవుతాడనే సామెత ఉంది.... హాఫీజ్ సయీద్ కూడా ఇలాంటి విధిని ఎదుర్కోవలసి రావచ్చు... అబూ ఖతల్ కశ్మీర్, రాజౌరి, పూంచ్, పీఓకేలలో అనేక దాడుల్లో పాల్గొన్నాడు..' అని సచిదేవ్ పేర్కొన్నారు. అనుచరుడి హత్యతో తన భద్రతను సయీద్ మరింత కట్టుదిట్టం చేసి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇప్పటికే తనకు రక్షణగా ఉన్న పాకిస్థాన్ ఆర్మీ సాయం కోరే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

"హాఫీజ్ సయీద్ నెక్ట్స్ స్టెప్ తన భద్రతను పెంచుకోవడం.. తనకు రక్షణ కల్పిస్తోన్న పాకిస్థాన్ ఆర్మీ సాయం కోరడం.. ఈ సంఘటన వెనుక ఎవరున్నారో ఎవరూ చెప్పలేరు.. కానీ భారత్‌ను అప్రతిష్టపాలు చేయడానికి పాకిస్థాన్ అధికారులు కూడా ఇలా చేసి ఉండొచ్చు" అని పేర్కొన్నారు. ఇటీవల బలూచిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటనను భారత్‌తో పాక్ ముడిపెట్టిన విషయం తెలిసిందే.

కాగా, అబు ఖతల్‌పై కాల్పుల సమయంలో గాయపడిన మరో వ్యక్తి ప్రస్తుతం పాకిస్థాన్ సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని నివేదికలు అందుతున్నాయని, అతడు హాఫీజ్ సయీద్ కావచ్చని రిటైర్డ్ ఆర్మీ మేజరల్ జనరల్ ధ్రువ్ సి కోటోచ్ అయ్యిండొచ్చని చెప్పడం గమనార్హం. 'ఖతల్‌పై కాల్పుల సమయంలో గాయపడిన వ్యక్తి పాకిస్థాన్ సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. అయితే, అతడి గుర్తింపు గురించి పాకిస్థాన్ బయటపెట్టకపోవడంతో సంచలనం సృష్టిస్తోంది.. అతడు హాఫీజ్ సయీద్ అని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి' అని అనుమానం వ్యక్తం చేశారు. కాగా, భారత నౌకదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్ కిడ్నాప్ వెనుకున్న పాక్ మతపెద్ద కూడా ఇటీవలే హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆయన గూఢచర్యానికి పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఇరాన్ సరిహద్దుల్లో పాక్ బలగాలు అపహరించాయి.

పాకిస్థాన్ సైన్యం రక్షణ కల్పిస్తున్నప్పటికీ అక్కడ ఏ ఉగ్రవాదీ సురక్షితంగా లేదని, వారిని వేటాడి చంపడం ఖాయమని అన్నారు. ' అతడు హాఫీజ్ సయీదా? కాదా? అనేది ముఖ్యం కాదు.. రాత్రిళ్లు ప్రశాంతంగా నిద్రపోలేడు.. పరారీలో ఉన్న అతడు.. హిట్ లిస్ట్‌లో ఉండటంతో పాకిస్థాన్ సైన్యం అతడికి భద్రత కల్పిస్తున్నప్పటికీ అక్కడ ఏ ఉగ్రవాది కూడా సురక్షితంగా లేడు..వారిని వెంటాడి వేటాడి మట్టుబెడుతున్నారు' అని ఆయన వివరించారు.

# తెల్లబట్టలపై మరకలు పోతాయ్..



తెల్ల బట్టలు వేసుకోవడానికి ఎంత బావుంటాయో.. వాటిని మెంటెయిన్ చేయడం కూడా అంతే కష్టం. ముఖ్యంగా కాలర్, అండర్ ఆర్మ్స్ మీద మరకలు అలానే ఉండిపోతాయి. ఏం చేస్తే ఈ మరకలు పోతాయో అస్సలు తెలియవు. అందుకే ఇప్పుడు చెప్పే ఈ టిప్స్‌తో సమస్యని దూరం చేసుకోండి. వైట్ క్లాత్స్‌పై ఏ చిన్న మరక పడినా అది వదలడం చాలా కష్టం. అందుకే వాటిని సెపరేట్‌గా ఉతకండి. ఇతర బట్టలతో కలిపి ఉతకొద్దు. ఎందుకంటే, వాటి రంగులు తెల్ల బట్టలకి అంటుకుని మొండి మరకల్లా మారతాయి. వీటిని కెమికల్స్‌తో నిండిన సబ్బు, డిటర్జెంట్ లిక్విడ్స్‌తో రుద్దితే ఉన్న తెల్లదనం తగ్గిపోతుంది. తెల్లని బట్టల్ని ఎక్కువసేపు ఎండలో ఆరబెట్టొద్దు. కొద్దిసేపు ఆరబెడితే చాలు. ఎక్కువగా వేడి ఉన్న ప్రాంతంలో ఆరేస్తే కలర్ చేంజ్ అవుతాయి. కాబట్టి, అలా చేయకండి. చాలా మంది బట్టలకి బ్లీచ్ వాడుతుంటారు. వీటిని వాడాలనుకుంటే కాటన్ వాటికి వాడండి. అన్ని బట్టలకు వద్దు. వీటిని వాడడం వల్ల బట్టలు పాడయ్యే అవకాశం ఉంది. చాలా మంది బట్టలు తెల్లగా మారాలని ఎక్కువగా సబ్బు వాడతారు. దీని వల్ల తెల్ల బట్టలపై మురికి పోతుంది. కానీ, తెలుపుదనం తగ్గుతుంది. కాబట్టి, కొద్దిగా మాత్రమే సబ్బుని వాడండి. నీలిరంగు.. ఆప్టికల్ బ్రైటెనర్స్‌ని పిలిచే నీలిరంగుని వాడతారు. వీటిని వాడితే బట్టలు తెల్లగా మారతాయి. ఈ బ్లూయింగ్ ఏజెంట్‌ని వాషింగ్ మెషిన్‌లో డిటర్జెంట్ డిస్పెన్సర్‌కి జోడించవచ్చు. నిమ్మరసం.. నిమ్మరసం కూడా తెల్ల బట్టలపై మరకల్ని ఈజీగా దూరం చేస్తుంది. ఇందులోని బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్లని బట్టలపై మురికిని దూరం చేస్తుంది. ఇందుకోసం ముందు రోజు నిమ్మకాయ రసాన్ని మరకలపై రాసి వేడి నీటిలో నానబెట్టండి. హైడ్రోజన్ పెరాక్సైడ్.. అదే విధంగా, డిటర్జెంట్‌కి హైడ్రోజన్ పెరాక్సైడ్‌ని కలపండి. తెల్లని బట్టల కాలర్లు, అండర్ ఆర్మ్స్ ప్రాంతాల్లోని మురికిని దూరం చేసేందుకు వాడొచ్చు. ఇలా చేయడం వల్ల చాలా వరకూ మరకలు దూరమవుతాయి.





# ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే....





సమ్మర్‌లో కూరగాయలు, పండ్లు త్వరగా వాడిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే వీటిని ఎలా స్టోర్ చేసుకోవాలో తెలుసుకోండి. సాధారణంగా చాలా మంది ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలు పెడుతుంటారు. ఎందుకంటే ఫ్రిజ్‌లో వీటిని పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కానీ, కొన్నిసార్లు పండ్లు, కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టినా పాడవుతుంటాయి. దీనికి కారణాలు ఏంటి. ఎందుకిలా త్వరగా పాడవుతాయి. మరి వీటిని ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.

అన్నింటిని ఒకేదగ్గర వద్దు.. కూరగాయలు, పండ్లలో చాలా ఎంజైమ్స్ ఉంటాయి. వీటిని అన్నింటిని ఒకేదగ్గర పెడుతుంటారు చాలా మంది. దీంతో కొన్ని కూరగా యలు, పండ్లు ఇథలీన్‌ని ఉత్పత్తి చేస్తాయి. దాంతో అవి త్వరగా కుళ్ళిపోతాయి. అటువంటి కూరగాయలు, పండ్లని ఎలా స్టోర్ చేయాలో తెలుసుకోండి. క్యాబేజీ.. క్యాబేజీ కూడా తాజాగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి అవసరం. అందుకే, యాపిల్స్, పుచ్చకాయలు, కివీస్ వంటి పండ్లతో వీటిని కలిపి పెట్టొద్దు. ఇవన్నీ కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేసే పండ్లు. కాబట్టి, వీటికి దూరంగా ఉంచి స్టోర్ చేయడం అవసరం.

సోరకాయతో వద్దు.. సోరకాయ, పొట్లకాయ వంటి కూరగాయల్ని యాపిల్, ద్రాక్ష, అంజీర్ వంటి పండ్లతో కలిపి ఒకే దగ్గర స్టోర్ చేయొద్దు. ఎందుకంటే ఇవి కూడా ఇథిలీన్‌ని రిలీజ్ చేస్తాయి. దీంతో త్వరగా పాడవుతాయి.బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీకి ఇథలీన్ పడదు. కాబట్టి.. మీరు దీనిని ఆపిల్, అత్తి, ద్రాక్ష పండ్ల వంటి ఇథిలీన్ ఉత్పత్తి చేసే పండ్లతో బ్రకోలీని పెడితే అది త్వరగా పాడవుతుంది. అందుకే వాటిని ఈ పండ్లతో కలిపి పెట్టొద్దు.. ఆకుకూరలతో ఇవి వద్దు.. ఆకు కూరలు తాజాగా ఉండాలంటే వాటిని సెపరేట్‌గా ప్యాక్ చేసి పెట్టాలి. వీటికి దగ్గర్లో పుచ్చకాయ, ద్రాక్ష, యాపిల్స్ వంటి ఇథలీన్ రిలీజ్ చేసే పండ్లతో కలిపి పెట్టొద్దు. దీని వల్ల ఆకుకూరలు త్వరగా పాడవుతాయి. అందుకే వీటికి సెపరేట్‌గా పెట్టండి.

# గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే...

వర్షాలు మొదలయ్యాయి. ఈ సమయంలో చాలా మంది మొక్కలు పెడుతుంటారు. పూ మొక్కలు అంటే చాలా మందికి ఇష్టం. ఇందులో గులాబీలు ప్రత్యేకం. మరి ఆ చెట్లకి పువ్వులు ఎక్కువగా పూయాలంటే ఏం చేయాలి.

గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే ఇలా చేయండి.. కొంతమంది మొక్కలు పెంచుతారు. అలాంటప్పుడు కొన్ని పొరపాట్లు కూడా ఉంటాయి. అలానే గులాబీ మొక్కలు పెంచేటప్పుడు కూడా కొన్ని తప్పులు చేస్తుంటారు. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే మనం కొన్ని విషయాలు పాటించాలి. అప్పుడే అవి ఎక్కువ పూలు పూస్తాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. కొనేటప్పుడు.. మీరు గులాబీ మొక్కను కొనేటప్పుడు ఆల్రెడీ పూలు ఉంటే వాటిని తీసి వేయండి. అప్పుడే కొమ్మలు మాత్రమే పెరుగుతాయి. గులాబీ మొగ్గలు వస్తాయి. కాబట్టి, కొనేటప్పుడు ఏమైనా పూలు వుంటే తీసేయండి. ఎక్కడ నాటాలి.. గులాబీ మొక్కల్లో చాలా రకాలు ఉన్నాయి. కాబట్టి, మనం ఏది కొంటున్నామో కూడా తెలుసుకోవాలి. గులాబీలను వెలుతురు ఉన్న ప్రదేశంలో పెట్టాలి. రెగ్యులర్‌గా ప్లేసెస్ మార్చొద్దు. తర్వాత దీనికి మంచి కంపోస్ట్ రిచ్ మట్టిని వాడాలి. కనీసం





రెండు అడుగుల లోతులో గులాబీలను నాటండి. మీరు కంపోస్ట్, మట్టిని కలిపి వాడొచ్చు.



నీరు పోయడం.. గులాబీలకు నీరు పోయడం కూడా చాలా ముఖ్యం. పొడి వాతావరణంలో నీరు సరిగ్గా పట్టాలి. నీరు పోసేటప్పుడు ఆకులపై నీరు పడకుండా చూడాలి.

వేప మిశ్రమం.. గులాబీ మొక్కలు ఆరోగ్యంగా ఉండాలంటే మట్టితో పాటు వేప పొడి కలిపి గులాబీ మొక్కలు నాటాలి. ఇది ఎక్కువగా ఎరువుల దుకాణాల్లో దొరుకుతుంది ఇలా నాటితే పురుగులు పట్టకుండా మొక్కలు ఆరోగ్యంగా ఉంటాయి. రాలుతున్న పూలు.. ఎప్పటికప్పుడు రాలే పూలను తీసేయాలి. దీని వల్ల కొత్త పూలు వస్తాయి. గులాబీలు వసంతకాలం నుండి చివరి శరదృతువు వరకు విసకిస్తాయి. వాటిని చూసినప్పుడల్లా రాలుతున్న పూలని తీసేయాలి.

పురుగు మందులు.. అదే విధంగా, గులాబీ మొక్కలకి బయట దొరికే పురుగు మందులు బదలు ఇంట్లోనే కొన్ని సహజ క్రిమి సంహారకాలు తయారు చేయొచ్చు. అందుకోసం వేపాకులు తీసుకుని అందులో వెల్లుల్లి తొక్క వేసి మొత్తగా మిక్సీ పట్టి ఈ మిశ్రమాన్ని ఫిల్టర్ చేసి స్ప్రే బాటిల్‌లో వేయాలి. దీనిని స్ప్రే చేస్తుంటే చీడపీడలు, కీటకాలు, చీమలు వదులుతాయి.



# పిల్లల గది ఇలా డిజైన్ చేస్తే..

పిల్లల రూమ్ డిజైన్ చేయడం.. తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పిల్లలకు నచ్చేలా, వారి ఇష్టాలకు అనుగుణంగా రూమ్ డిజైన్ చెయ్యాలనుకుంటారు. పిల్లల రూమ్ ఎలా డిజైన్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. తల్లిదండ్రులకు ఎప్పుడూ ఎగ్జైటింగ్‌గానే ఉంటుంది. పిల్లల గది డిజైన్ చేయడం అంత ఈజీ కాదు. పిల్లలకు ఏమి ఇష్టం, ఆసక్తి, వారి ఆలోచనలను దృష్టిలో ఉంచుకుని వారి గదిని ఆలంకరించాలి. చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపేలా, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేలా వాళ్ల గది డిజైనింగ్ ఉండాలి. పిల్లలకు అదే ప్రపంచం.. ఆ గదిలోనే ఆడతారు, చదువుకుంటారు, నిద్రపోతుంటారు. పిల్లల రూమ్ డిజైన్ చేసేప్పుడు.. గుర్తుపెట్టుకోవలసిన ముఖ్యమైన విషయాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పిల్లలు ఎక్కువగా ముదుర రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. వారి రూమ్‌లో ఒకే గోడకు ముదురు రంగులు వేయించండి. మానసిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం చిన్న పిల్లలు ఎరుపు, నీలం, పసుపు రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. ఇవి కాకుండా ఆకుపచ్చ, పర్పుల్ కూడా వారికి నచ్చుతాయి. మొత్తం అంతా ఒకే రంగు కాకుండా గదిలో వేర్వేరు చోట్ల వేర్వేరు రంగులను వేయించండి. ఒక గోడ మీద కార్టూన్‌లు, బొమ్మలు, వాళ్ల ఫేవరెట్ కార్టూన్, కథల్లోని పాత్రలను గోడ మీద వేయించవచ్చు.

కార్టూన్లు, బొమ్మలతో వాల్‌పేపర్లు వస్తున్నాయి. వాటిని గోడమీద అంటించొచ్చు. ప్రయాణాలంటే ఇష్టపడుతున్నా, వారిలో అటువంటి ఆలోచనలు తేవాలన్నా ప్రపంచ పటం వాల్‌పేపర్‌గా ఉంటే బావుంటుంది. స్టార్స్, ట్రైయాగిల్స్, సర్కిల్ లాంటి పిల్లలకు స్పషల్‌గా ఉంటాయి.







చిన్నారుల కోసం ఫర్నీచర్, మంచం లాంటివి కొనేప్పుడు ఆకారాల్లో, రంగుల్లో ఆకర్షణీయంగా, భిన్నంగా ఉండేట్టు చూడాలి. బెడ్ అందంతో పాటు పిల్లల భద్రత, సౌకర్యాలకు కూడా ప్రాధాన్యమివ్వాలి. పిల్లల పరుపు మరీ గట్టిగా ఉండకుండా చూసుకోవాలి. కొద్దిగా మెత్తగా ఉంటే పిల్లలు ఇష్టపడతారు. ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లయితే ప్లేస్ అడ్జెస్ట్‌మెంట్ చాలా ముఖ్యం. ఈ పరిస్థితి ఉంటే.. బంక్ బెడ్‌లు, ట్రండల్ పుల్ అవుట్ బెడ్‌లు ఎక్కువ స్థలాన్ని ఆక్రమించవు. కొన్ని ఫర్నిచర్ ఐటెమ్‌లలో, డ్రాయర్‌లను బంక్ బెడ్ మెట్లలోకి నిర్మించవచ్చు స్టడీ ఎసెన్షియల్‌లను స్టోర్ చేయడానికి వీటిని ఉపయోగించవచ్చు. పిల్లలు చదువుకోవడానికి ఓ మూల టేబులు, చైర్ ఎరేంజ్ చెయ్యాలి. మంచంలోనే చాక్‌బోర్డులను ఏర్పాటు చేసుకోవడం ఇప్పటి పిల్లల గదుల ప్రత్యేకత. పిల్లలు యాక్టివ్‌గా ఉంటారు. వాళ్ల గదిలోనే అటూ ఇటూ తిరుగుతూ ఆడుతూ ఉంటారు. వాళ్ల సేఫ్టీని దృష్టిలో ఉంచుకుని రూమ్ డిజైన్ చేయడం మంచిది. ఫర్నిచర్ స్ట్రాంగ్‌గా, క్వాలిటీగా ఉండేలా చూసుకోవాలి. ఫర్నిచర్ అంచులు గుండ్రంగా ఉండాలి. రాత్రిళ్లు నిద్రపోయే ముందు లైట్స్ ఆఫ్ చేస్తే పిల్లలు కొత్తలో భయపడతారు. చీకట్లో కూడా మెరిసేలా సీలింగ్‌కు మెటాలిక్ రంగులు వేస్తే చీకట్లోనూ భయం లేకుండా నిద్రపోతారు. పిల్లల గదిలో కంటికి శ్రమ కలిగించని ఫ్లోరోసెంట్ బల్బులను వాడాలి.

# ఏసి కచ్చితంగా రిపేర్ చేయించాలి..

ఎండాకాలంలో చాలా మంది ఏసీలు వాడుతుంటారు. వీటిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా మెంటెయిన్ చేయాలి. లేకపోతే దీనిని ఆస్వాదించలేం. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు వాటిని గుర్తించి రిపేర్ చేస్తే మంచి కూలింగ్ ఫీల్‌ని పొందగలం. అవేంటో ఇప్పుడు చూద్దాం. వేడి గాలి వచ్చినప్పుడు.. చాలా మంది ఏసీలను ఆస్వాదించాలనుకుంటారు వీటిని కొన్న కొత్తలో చల్లగా ఊటీలోనో, కొడైకెనాల్‌లోనో ఉన్నట్లుగా అనిపిస్తుంది. కానీ, రోజులు గడిచేకొద్దీ ఏసీ నుంచి వేడి గాలి వస్తుంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే.. ఏసి టెంపరేచర్‌ని రూమ్ టెంపరేచర్ కంటే తక్కువగా సెట్ చేయండి. అయినా వేడి గాలి వస్తుంటే ఓ సారి రిపేర్ చేయించడం మంచిది. గాలి రాకపోతే.. అదే విధంగా కొన్నిసార్లు సరిగ్గా గాలి రాదు. వెంటిలేషన్ లేకపోతే ఇలా జరుగుతుంది. మీ ఏసీ కెపాసిటీ సరిగ్గా లేకపోతేనే ఇలా అవుతుంది. కాబట్టి, ఓ సారి సర్వీసింగ్ చేయించడం మంచిది. దీని వల్ల ఏసి సరిగ్గా పనిచేస్తుంది. దీంతో పాటు కొంతమంది ఏసీలు ఆన్ చేసినప్పుడు ఎక్కువగా సౌండ్ వస్తుంటుంది. అలా రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఓ సారి ఏసీ రిపేర్ చేయించాల్సిందే.. ఎక్కువగా చలిగా అనిపించినప్పుడు.. సాధారణంగా రూమ్ టెంపరేచర్ చల్లగా ఉంచేందుకే ఏసీలను వాడుతుంటారు. వీటికి అనుగుణంగానే ఏసీలు వాడినప్పుడు రూమ్ టెంపరేచర్ చల్లగా అయితే, ఆపరేటింగ్ సిస్టమ్ దానంతట అదే ఆఫ్ అవుతుంది. అలా జరగకుండా రూమ్‌లో ఇంకా చల్లదనం పెరుగుతుంటే కచ్చితంగా దీనిని రిపేర్ చేయించడం మంచిది. నీరు కారడం.. ఇది కూడా ఓ ముఖ్య కారణం. ఏసీ నుంచి నీరు కారడం కరెక్ట్ కాదు. ఇది ఏసి కండిషనింగ్ యూనిట్ ప్రాబ్లమ్, కాబట్టి, ఇలా జరిగినప్పుడు కూడా వెంటనే ఏసిని రిపేర్ చేయించడం బెస్ట్. దుర్వాసన వస్తుంటే.. ఏసీ వాడినప్పుడు వాసన కొద్దిగా తేడా వస్తుందా.. అయితే దీనికి కారణం సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవడం. కాబట్టి, ఈ టైమ్‌లో కూడా వెంటనే రిపేర్ చేయించాలి. రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్.. అదే విధంగా ఏసీ ఆన్ చేసినప్పుడు రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్ ఉండాలి. అంతేకానీ, ఒక్కో చోట ఒక్కో టెంపరేచర్ ఉంటే ఆపరేటింగ్ సిస్టమ్‌లో ప్రాబ్లమ్ ఉన్నట్లే. కాబట్టి, ఆ సమయం లో కచ్చితంగా ఏసి రిపేర్ చేయించాల్సిందే. కరెంట్ బిల్ ఎక్కువగా రావడం.. అదే విధంగా, ఏసి వాడినప్పుడు సాధార ణంగా కరెంట్ బిల్ ఎక్కువగా వస్తుంటుంది. ఇది సాధారణమే కానీ, మొదట్లో వాడినప్పుడు తక్కువగా వచ్చి రానురాను ఎక్కువగా వస్తే.. కచ్చితంగా రిపేర్ చేయించాల్సిందే.



# మిక్సీలో అల్లం రుబ్బుతున్నారా..







అల్లం, మసాలాలు, కొబ్బరి తురుము, ఇడ్లీ, దోశ పిండి ఇలా ఏవైనా సరే ప్రిపేర్ చేయడానికి మిక్సీని ఎక్కువగా వాడతారు. అన్ని అవసరాలకి అనుగుణంగా మిక్సీలను వాడుతుంటారు. అందులో కూరగాయలు కట్ చేయడం, చపాతీ పిండిని కలిపేందుకు కూడా డిజైన్ చేస్తున్నారు. దీంతో చాలా మంది వీటిని వాడుతూ ఆ విధంగానే తమ పనని ఈజీ చేసుకుంటున్నారు. కానీ, ఇలా చేసేటప్పుడు కొన్నింటిని గమనించాలని చెబుతున్నారు నిపుణులు.

చపాతీ పిండి.. చాలా మంది పిండిని కలిపేందుకు కూడా మిక్సీలను వాడుతుంటారు. దీనికోసం ప్రత్యేకంగా అట్టా నీడర్ ఉంటుంది. అందుకోసం వేసి పిండిని మెత్తగా కలుపుతారు. కానీ, పిండి త్వరగానే కలిసిపోతుంది. కానీ, చేతితో కలిపినట్లుగా ఉండదు. దీనివల్ల చపాతీలు కూడా బాగా రావు. కాబట్టి, చేతితో కలపడం మంచిది.

వేడి వేడి ఫుడ్స్.. వేడి వేడి ఫుడ్స్.. అదే విధంగా కొన్నింటిని ఫ్రై చేసి అవి వేడిగా ఉండగానే మిక్సీలో వేస్తారు చాలా మంది. అలా ఎప్పుడు చేయకూడదు. దీని వల్ల జార్ త్వరగా పాడవుతుంది. అంతేనా, విరిగిపోతుంది కూడా. అలా కాకుండా వాటిని కాస్తా గోరువెచ్చగా అయ్యేవరకూ ఉండి ఆ తర్వాత వాటిని మిక్సీ పట్టాలి. అల్లం వెల్లుల్లి.. అల్లం వెల్లుల్లిని చాలా మంది మిక్సీ జార్‌లోనే వేస్తారు. ఇది అందరూ చేసేదేగా ఎందుకు వద్దు అనుకుంటున్నారా.. వీటిని ఎక్కువ పరిమాణంలో చేస్తే త్వరగా అయ్యేందుకు మిక్సీ వాడొచ్చు. అదే తక్కువగా చేస్తే వాటిని చిన్న జార్‌లో వేసే బదులు చిన్న రోలులో వేయాలి. ఎందుకంటే, తక్కువగా వేస్తే అది ఆ బ్లేడ్స్‌లోనే చాలా వరకూ ఇరుక్కుంటుంది. త్వరగా బయటికి రాదు వాసన కూడా వస్తుంది. కాబట్టి, అలాంటి మసాలాలని చేత్తో నూరుకుంటేనే మంచిది. ఫ్రోజెన్.. చాలా మంది ఫ్రోజెన్ ఫుడ్స్ వాడుతుంటారరు. వీటిని అప్పుడే ఫ్రిజ్ నుంచి తీసి మిక్సీలో వేస్తే అది మెత్తగా అవ్వడానికి చాలా టైమ్ తీసుకుంటుంది. దీని వల్ల బ్లేడ్స్ త్వరగా అరిగిపోతాయి. అందుకే అలా చేయొద్దు కూరగాయలు... చాలా మంది కూరగాయల్ని కూడా చాపర్‌లో వేస్తుంటారు. కానీ, అలా వేయకపోవడమే మంచిది. ఇవన్నీ ఒకే పరిమాణంలో ఉండాలని అనుకుంటారు కానీ, అందులో ఏమైనా చిన్న చిన్న బ్యాక్టీరియా, పురుగులు వంటివాటిని గమనించలేం. అదే విధంగా, అన్నింటిని చాపర్‌లోనే వేయకూడదని గుర్తుపెట్టుకోండి.

# రణ్‌బీర్‌కి జోడీగా?



తనదైన నటనతో ప్రేక్షకుల్ని మెప్పించే అందాల తార కీర్తి సురేశ్.. సినిమాల ఎంపికలో జోరు చూపిస్తోంది. ప్రస్తుతం 'అక్క', 'రివాల్వర్ రీటా' లాంటి వైవిధ్యమైన కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. హిందీలో మరో చిత్రం కోసం చర్చలు చేస్తున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీని గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. బాలీవుడ్‌లో తన రాబోయే ప్రాజెక్టు కోసం కీర్తి.. కథానాయకుడు రణ్‌బీర్ కపూర్‌తో జోడీ కట్టనున్నట్లు సమాచారం. చిత్రపరిశ్రమలో మంచి క్రేజ్ ఉన్న వీరిద్దరి కోసం ప్రత్యేకంగా కథను సిద్ధం చేస్తోందట చిత్రబృందం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే రొమాంటిక్ కామెడీ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలో వెల్లడించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కీర్తి సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి కీర్తి, రణ్‌బీర్‌లు జంటగా తెరపైకి రాబోతున్నారా?లేదా అనే విషయం తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



# అమ్మలకు అంకితమిస్తున్నా.. కల్యాణ్‌రామ్

"అతనొక్కడే' సినిమాలా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' కూడా అందరికీ గుర్తుండిపోయే చిత్రమవుతుంది" అన్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సయీ మంజ్రేకర్ కథానాయిక. విజయశాంతి, శ్రీకాంత్, సోహైల్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం నరసరావుపేటలో ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "చుక్కల చీర చుట్టేసి.. గజ్జల పట్టీలు కట్టేసి.. చెంగుమని నువ్వట్టా నడిచొస్తుంటే" అంటూ హుషారుగా సాగిన ఈ రొమాంటిక్ మాస్ పాటకు అజనీశ్ లోక్‌నాథ్ స్వరాలు సమకూర్చారు. రఘురామ్ సాహిత్యమందించారు. నకాశ్ అజీజ్, సోనీ సంయుక్తంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు.ఈ సందర్భంగా హీరో కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ.. "ఈ చిత్రంలోని మా అమ్మ పాత్రను విజయశాంతి ఒప్పుకోవడం వల్లే ఈ సినిమా చేయగలిగాం. అమ్మల్ని గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. ఈ చిత్రాన్ని అమ్మలందరికీ అంకితం చేస్తున్నా" అన్నారు. "కల్యాణ్‌రామ్‌ను నందమూరి అభిమానులు ఎలా చూడాలని కోరుకుంటారో ఈ సినిమాలో ఆయనలా కనిపిస్తారు. పల్నాటి పౌరుషం మొత్తం తన పాత్రలో ఉంటుంది" అన్నారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. ఈ కార్యక్రమంలో అశోక్ వర్ధన్ ముప్పా, చదలవాడ ఆదిత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి - అబ్బాయి ఆద్యంతం నవ్విస్తారు



"ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' . చాలా సరదాగా సాగుతూ అందర్నీ అలరిస్తుంది" అన్నారు ప్రదీప్ మాచిరాజు. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నితిన్, భరత్ సంయుక్తంగా తెరకెక్కించారు. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించింది. దీపికా పిల్లి కథానాయిక. ఈ సినిమా ఈ నెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ ప్రాజెక్ట్ విషయమై ఒక మారుమూల గ్రామానికి వెళ్లిన ఓ సివిల్ ఇంజినీర్ చుట్టూ నడిచే కథ ఇది. అక్కడ తనకెదురైన విచిత్ర పరిస్థితులేంటి.. ఆ ఊర్లో ఉన్న ఒకే ఒక్క అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి తను ఎన్ని తిప్పలు పడ్డాడు అన్నది ఆసక్తికరం. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ.. "నా టీవీ షోలు చూసి ప్రేక్షకులు ఎంతగా ఎంజాయ్ చేశారో.. అలాగే ఈ చిత్రం కూడా అంతే గొప్పగా అందర్నీ అలరిస్తుంది. కథ బాగా నచ్చి అందరం ఎంతో ఇష్టంగా ఈ సినిమా చేశాం. భవిష్యత్తులో మంచి చిత్రాలు చేయడానికి ఈ సినిమా ఓ మెట్టుగా నిలుస్తుందని భావిస్తున్నాం. ఇది తప్పకుండా అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నా" అన్నారు. "ఇది అందమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. కుటుంబ సమేతంగా చూడదగ్గట్లుగా ఉంటుంది" అన్నారు దర్శకులు నితిన్ - భరత్. ఈ కార్యక్రమంలో దీపిక పిల్లితో పాటు పలువురు చిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

# వినోదాత్మక కథతో..


కథా బలమున్న చిత్రాలతో అలరిస్తూ.. హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సుహాస్. ఇప్పుడాయన గోపీ ఆచార దర్శకత్వంలో ఓ సినిమా



చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. బి.నరేంద్ర రెడ్డి నిర్మాత. 'రైటర్ పద్మభూషణ్'తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ దీనికి కథ అందిస్తున్నారు. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే బలమైన కథతో రూపొందనున్న సినిమా. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

# బేబీ జోరు పెంచుతోంది

'బేబి' సినిమాతో తొలి అడుగులోనే అందం.. అభినయాలతో కట్టిపడేసిన తెలుగందం వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఆమె సిద్ధు జొన్నలగడ్డతో 'జాక్'తో పాటు ఆనంద్ దేవరకొండ - ఆదిత్య హాసన్ కాంబోలో ఓ సినిమా చేస్తోంది. కాగా, ఇప్పుడామె ఖాతాలో మరో రెండు ప్రాజెక్ట్‌లు చేరనున్నట్లు తెలుస్తోంది. వీటిలో ఒకటి నాయికా ప్రాధాన్య చిత్రమని సమాచారం. ఓ కొత్త దర్శకుడు వైష్ణవి కోసం ఓ విభిన్నమైన థ్రిల్లర్ కథ సిద్ధం చేశారని.. అది తనకు నచ్చడంతో సినిమా చేసేందుకు సిద్ధమైందని తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. మరోవైపు వైష్ణవి చైతన్యను తమిళ తెరకు పరిచయం చేసేందుకు పలువురు దర్శకులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో విష్ణు విశాల్ హీరోగా చేయనున్న ఓ సినిమాలో ఆమె నాయికగా కనిపించే అవకాశమున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ చిత్ర విషయమై చర్చలు మొదలైనట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఇదే వైష్ణవికి తొలి తమిళ సినిమా




# భవిష్యత్తు కోసం అంతరిక్షంలో సాహసాలు



బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్.. 'క్రిష్ 4' సినిమాతో దర్శకుడిగా తొలి అడుగు వేయబోతున్న సంగతి తెలిసిందే. విశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న 'క్రిష్' ఫ్రాంచైజీలో రూపొందుతున్న చిత్రమిది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా కోసం కథానాయికగా నోరా ఫతేహిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఈసారి భవిష్యత్తును పునర్నిర్మించడానికి క్రిష్ సాహసాలు చేయనున్నాడని సమాచారం. "మునుపటి భాగంలో కాల్‌ని ఓడించిన కొన్ని సంవత్సరాల తర్వాత క్రిష్‌కు కొన్ని శక్తులు వస్తాయి. వీటితో చరిత్రను తిరగ రాయడానికి, దుష్టశక్తి నుంచి మానవాళిని రక్షించడానికి క్రిష్ సాహసాలు చేయాల్సి ఉంటుంది. ఈ టైమ్ ట్రావెల్ కథలో హృతిక్ సరసన నటించడానికి నోరా ఉత్సాహంగా ఉంది. 'కోయీ మిల్‌గయా'లో నిషా పాత్రలో మెరిసిన ప్రీతి జింటా మరోసారి ఆ పాత్రతో ఈ ఫ్రాంచైజీలో అడుగుపెట్టడం మరో విశేషం" అని హృతిక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# నిర్మాత ముళ్లపూడి బ్రహ్మానందం ఇకలేరు



తెలుగు చిత్రసీమలో విషాదం చోటు చేసుకుంది. సినీ నిర్మాత ముళ్లపూడి బ్రహ్మానందం (68) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య మంగాయమ్మ, కుమారుడు సతీష్, కూతురు సత్య మాధవి ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న కుమారుడు వచ్చాక బుధవారం మహాప్రస్థానం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు ముళ్లపూడి బ్రహ్మానందం బావ అవుతారు.

# రొమాంటిక్ దర్శనమే!




శర్వానంద్, సంయుక్తా మేనన్, సాక్షి వైద్య నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు తెరకెక్కిస్తున్నారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే పాటలతో ప్రచార పర్వాన్ని వేగవంతం చేసేందుకు సిద్ధమైంది చిత్ర బృందం. దీనిలో భాగంగానే ఈ చిత్ర తొలి గీతాన్ని ఈ నెల 7న విడుదల చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. "దర్శనమే.." అంటూ సాగే ఈ రొమాంటిక్ పాటను శర్వా - సంయుక్తలపై చిత్రీకరించారు. దీనికి సంబంధించి విడుదల చేసిన కొత్త ప్రచార చిత్రంలో వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినోదంతో పాటు కుటుంబ అంశాలతో ముడిపడి ఉన్న కథతో రూపొందిన చిత్రమిది. భాను బోగవరపు కథ.. నందు సవిరిగాన మాటలు అందిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,